# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

బుధవారం | 29 నవంబర్ 2023 | పేజీలు 8


## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతి రావు పూలే

**- జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్**

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్** : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతి రావు పూలే అని, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేశారని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మహాత్మాజ్యోతి రావు పూలే సేవలను కొనియాడారు. 133 వ మహాత్మా జ్యోతి రావు పూలే వర్ధంతి సందర్భంగా మంగళవారం జిల్లా సచివాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జ్యోతి రావు పూలే చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడెట్కన జ్యోతీరావ్ గోవిందరావ్ పులే మహారాష్ట్ర లోని సతారా జిల్లాలో 1827 ఏప్రిల్ 11న జన్మించారన్నారు. తన చిన్నతనం లోనే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించారన్నారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించారని, స్త్రీలు విద్యావంతులు కావడానికి కృషి చేశారన్నారు. 1848 ఆగస్టులో బాలికలకు పాఠశాల స్థాపించారని, ఈ పాఠశాలలో అన్ని కులాలకు ప్రవేశం కల్పించడం, అంటరానివారికి కూడా బోధన చేసేవారన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేయడాన్ని పూలే విమర్శించేవారన్నారు. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను పూలే విమర్శించేవారని, సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమసమాజాన్ని కాంక్షించారన్నారు. శ్రామిక ప్రజల కోసం మిగతా 2 లో

# విద్యార్థిలు చరిత్ర సృష్టించాలి

**- శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో పూర్వ విద్యార్థినుల సమ్మేళనంలో**

**: మంత్రి ఆర్కే.రోజా**




**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థినులు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా ధైర్యంగా ముందడుగు వేసి అనుకున్న రంగంలో రాణించి చరిత్ర సృష్టించాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ఆర్కె.రోజా పిలుపునిచ్చారు. టీటీడీకి చెందిన శ్రీపద్మావతి మహిళా డిగ్రీ, పిజి కళాశాలలో మంగళవారం వార్షిక పూర్వవిద్యార్థినుల సమ్మేళనం ఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వవిద్యార్థిని, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి ఆర్కె.రోజా ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రసంగించారు. మంత్రి రోజా మాట్లాడుతూ శ్రీవారి పాదాల చెంతగల ఈ కళాశాలలో చదువుకోవడం విద్యార్థినుల పూర్వజన్మ సుకృతమన్నారు. దాదాపు మూడు దశాబ్దాల తరువాత తిరిగి కళాశాలలో తన గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళావిద్యను ప్రోత్సహిస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని, దాన్ని సాధించేందుకు అహర్నిశలు శ్రమించాలన్నారు. అనుకున్న స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు, కళాశాలకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తాను ఈ స్థాయికి రావడానికి సహకరించిన కళాశాల అధ్యాపకులకు ధన్యవాదాలు తెలియజేశారు. తిరుపతికి చెందిన మరో పూర్వ విద్యార్థి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కృష్ణప్రశాంతి మిగతా 2 లో

# జగనన్న పాలనలో భూ సంస్కరణలు

**- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం**



కళ్యాణ మస్తు/షాది తోఫా నగదు జమ




పుత్తూరు, మేజర్‌న్యూస్: జగనన్న పాలనలో భూ సంస్కరణలు ప్రతిష్టాత్మకంగా జరుగుతోందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం స్థానిక తహసిల్దారు కార్యాలయంలో పేదలకు భూ పంపిణీ, కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు. ఈ సందర్భంగా 11 మంది భూమిలేని నిరుపేదలకు 4.17 ఎకరాల అసైన్మెంట్ భూమిని పంపిణీ చేశారు. అనంతరం డి కే టి పట్టాలు కలిగిన 410 మందికి 384.74 ఎకరాల భూమి రిజిస్టర్ చేసిన సెటిల్మెంట్ పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అలాగే బంగాళ, పులి కుంద్రం గ్రామాలలో 4 స్మశానాలకు 1.5 ఎకరాల భూమిని కేటాయించారు. 17 మంది ఎస్సీ మార్టిగేజ్ డీడ్ లబ్ధిదారులకు 8.15 ఎకరాల భూమిని ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. కొత్తగా పెళ్లయిన 30 జంటలకు కళ్యాణమస్తు, షాది తోఫ పథకం ద్వారా రూ.27 లక్షల మెగా చెక్కును ఎమ్మెల్యే ఆదిమూలం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని తహశీల్దారులు త్వరిత గతిన భూమిలేని పేదలకు పట్టాలు, డికేటి భూములకు సెటిల్మెంట్ పట్టాలు పంపిణీ వేగవంతం చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు తాము అందిస్తామని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు అర్హత కలిగిన అక్రిడెట్ జర్నలిస్టు లకు 3 సెంట్లు ఇంటి పట్టాలు మంజూరు ను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**డిసెంబర్ 15 నుండి 51 రోజుల పాటు**

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

**- క్రీడా పోటీలకు 15 సంలు నిండిన వారు అర్హులు**

**- గ్రామ, వార్డు స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు కార్యక్రమం నిర్వహణ**

**- జిల్లా కెక్టర్ సగిలి షణ్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అడుదాం ఆంధ్ర కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 15 సం.ల వయసు నిండిన యువత పాల్గొనేలా 51 రోజులు పాటు క్రీడా పోటీలను నిర్వహించనున్నదని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ తెలిపారు. మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ పై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ మాట్లాడుతూలి యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేలా, మారుతున్న జీవన శైలిలోని ఒత్తిడిలను దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర ద్వారా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం 2023 డిసెంబర్ 15 నుండి 2024 ఫిబ్రవరి 03 వ వరకు నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగా క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో క్రీడలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, 15 సంవత్సరాల వయసు నిండి ఆసక్తి కలవారు పోటీలలో పాల్గొనవచ్చునని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 3 లక్షల పోటీలు జరగనున్నాయని, ఇందులో జిల్లా లో దాదాపు 10 వేల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రామ స్థాయిలో పాల్గొని గెలిచిన మిగతా 2 లో

## ఆశయం, అనుభవం ఉన్న నాయకులతోనే రాష్ట్రం సుభిక్షం

**- వచ్చే ఎన్నికల్లో గెలవాల్సింది పార్టీలు కాదు... ప్రజలు**

**- జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** అనుభవం ఉన్న చంద్రబాబు, ఆశయంతో ఉన్న పవన్ కళ్యాణ్ లతోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. మంగళవారం తంబళ్లపల్లి నియోజకవర్గ జనసేన, టిడిపి సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పసుపులేటి హరిప్రసాధ మాట్లాడుతూ తంబళ్లపల్లి మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్.. కాబోయే ఎమ్మెల్యే అంటూ జోస్యం



చెప్పారు. రెండు పార్టీల్లోని రాష్ట్ర నాయకత్వం మాత్రమే కాకుండా... గ్రామస్థాయిలో కూడా రెండు పార్టీల నాయకులను ఏకం చేసేందుకే సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. 14 ఏళ్ల మిగతా 2 లో

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతి రావు పూలే

1855లో 'రాత్రి బడి' ని స్థాపించారన్నారు. బలహీన వర్గాల ఆశాజ్యోతి గా ఉంటూ ఆదర్శ వంతమైన సిద్ధాంతాలతో మహిళాభ్యుదయం కొరకు పాటుపడిన మహోన్నత వ్యక్తి అని తెలిపారు.%ఖు%ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ పద్మనాభం, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీ ప్రసన్న, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం

వారికి మండల స్థాయిలో, మండల స్థాయిలో గెలిచిన వారికి జిల్లా స్థాయిలో, జిల్లా స్థాయిలో గెలిచిన వారికి రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. పోటీలలో గెలిచిన వారికి నగదు బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పోటీలలో పాల్గొనలేని వారి కొరకు యోగా, మారథాన్ వంటివి నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడలలో భాగంగా క్రీడాకారులకు కావలసిన సామగ్రిని ప్రభుత్వం సమకూర్చడం జరుగుతుందని, సచివాలయ పరిధిలో క్రీడాకారులకు అవసరమైన కిట్లు అందుబాటులో ఉంచడం, ఆట మైదానాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సచివాలయ పరిధిలో విలేజ్ లెవెల్ ఆర్గనైజర్గా పంచాయత్ సెక్రెటరీలు, మండల స్థాయిలో ఎంపిడిఓలు, నియోజకవర్గంలో ఆర్డిఓలు, జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టర్ లు ఛైర్మన్ లుగా వ్యవహరించడం జరుగుతుందని, డిఈఓ ల సమన్వయంతో క్రీడాకారులకు పోటీలలో నియమ నిబంధనలపై శిక్షణ ఇవ్వడానికి, సక్రమంగా నిర్వహించడానికి ఫిజికల్ డైరెక్టర్లు, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, శాప్ అధికారులను ఏర్పాటు చేయడం, డిపిఓ ల ద్వారా డి ఎల్ డి ఓ లను సమన్వయం చేసుకుని ఆట మైధానాలను ఎంపిక చేసుకోవడం, వైద్యశాఖ ద్వారా ప్రథమ చికిత్సకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అడుదాం ఆంధ్ర కొరకు రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని, వెబ్సైట్ ద్వారా, 1902 నెంబర్ కి కాల్ చేసి

## మొదటి పేజీ తరువాయి

రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని, ఆఖరు తేది 2023 డిసెంబర్ 10వ తేది అని తెలిపారు. ఒక క్రీడాకారుడు గరిష్టంగా 2 క్రీడలకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని తెలిపారు. ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో ఈ కార్యక్రమం నిర్వహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు క్రీడలలో పాల్గొనేందుకు అవకాశం కల్పించడం లేదని తెలిపారు. పోటీలు నిర్వహించే సమయంలో క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోటీలు నిరహించే సమయంలో ప్రజలు సంయమనం పాటించాలని కోరారు.

## ఆశయం, అనుభవం ఉన్న నాయకులతోనే రాష్ట్రం సుభిక్షం

సిఎంగా ఉన్న చంద్రబాబు నాయుడు రాష్ట్రం వైపు ప్రపంచ దేశాలు చూసేలా చేశారన్నారు. ఎవరైనా కష్టంలో ఉన్నప్పుడు స్వలాభం కోసం సాయం చేస్తారని, కానీ పవన్ కళ్యాణ్ మాత్రం కష్టంలో ఉన్న వ్యక్తికి అండగా నిలబడ్డారన్నారు. జైలు గోడల సాక్షిగా స్వార్థం కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం కలిశారన్నారు. రాష్ట్రం కష్ట సమయంలో ఉన్నప్పుడే టిడిపి, జనసేన కలిశాయన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయంతో రాజకీయాల్లోకి వచ్చారని, పదవిపై ఆశతో కాదని తెలిపారు. రాష్ట్రాన్ని, ప్రజలను గెలిపించాలని ఇద్దరు నేతలు ఒకటయ్యారని తెలిపారు. చంద్రబాబు ఎన్నో పరిశ్రమలు తెచ్చి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. ప్రజలు జనసేన, టిడిపికి ఓటు వేయాలని ఫిక్స్ అయ్యారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన నాయకులు చేయాల్సింది రాజకీయం కాదని.. యుద్ధం చేయాలన్నారు. రాబోయే 120 రోజులు అనుక్షణం ఎన్నికల గురించే ఆలోచించాలన్నారు. రెండు పార్టీల్లోని నాయకులు ఏ రంగంలో ఉన్నా పూర్తి స్థాయిలో ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ తంబల్లపల్లి ఇంచార్జి శంకర్ యాదవ్, టీడీపీ అబ్జెర్వర్ గురువారెడ్డి, జనసేన పాయింట్ అఫ్ కాంటాక్ట్ ఇంచార్జి సాయి, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిన మధు బాబు, లీగల్ సెల్ అధ్యక్షులు అమర్ నారాయణ, టీడీపీ బీ కొత్తకోట మార్కెట్ యార్డ్ శ్రీనాథ్ రెడ్డి,మండల నాయకులు రమేష్, పవన్, బావాజీ, శంకర్, దాము, నాగరాజు, ప్రోగ్రామ్స్ కమిటీ మెంబెర్ రెడ్డి మోహన్, టీడీపీ నాయకులు ఆనంద్ రెడ్డి, హుస్సేయిన్ వల్లి, మస్తాన్, సురేంద్ర యాదవ్, శ్రీనివాస్, ఈశ్వరప్ప తదితర జనసేన టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## విద్యార్థిలు చరిత్ర సృష్టించాలి

మాట్లాడుతూ విద్యార్థినులకు ఏకాగ్రత ముఖ్యమని, దాన్ని పెంపొందించుకుంటే ఉన్నతస్థానాలకు చేరుకోవచ్చని చెప్పారు. కళాశాల విశ్రాంత తెలుగు విభాగాధిపతి డా. డిఎం.ప్రేమావతి మాట్లాడుతూ 70 ఏళ్ల అపూర్వమైన చరిత్ర కళాశాల సొంతమని, వేలాది మంది విద్యార్థినులను విద్యావంతులుగా తీర్చిదిద్దిందని తెలిపారు. టీటీడీ విద్యాశాఖాధికారి డా. ఎం.భాస్కర్రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో చదువుకున్న విద్యార్థినులు చాలా రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. కళాశాలకు ఏ ప్లస్ గ్రేడ్ వచ్చిందని, అటానమస్ దిశగా అడుగులు వేస్తోందని చెప్పారు. అనంతరం విద్యార్థులుచే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.మహదేవమ్మ, అల్యూమినీ ప్రెసిడెంట్ వసుధ, వార్డెన్ విద్యుల్లత, తెలుగు అధ్యాపకురాలు డా.కృష్ణవేణి, పూర్వ ప్రిన్సిపాల్ డా. స్వరాజ్యలక్ష్మి ఇతర అధ్యాపకులు, పూర్వ విద్యార్థిని, కళాశాల

## రూట్ మార్చిన వేటగాళ్లు

**- వేట కుక్కలతో వన్య ప్రాణులను హతమార్చుతున్న వేటగాళ్లు - దాడులు చేస్తున్న ఫారెస్ట్ అధికారులు - రెండు రోజుల క్రితం పనపాకం సమీపంలో దుప్పికి చికిత్స చేయించిన ఫారెస్ట్ అధికారులు**



**చంద్రగిరి, మేజర్న్యూస్:** అడవిలో వేటాడడం అంటే తుపాకులను పట్టుకొని జంతువులను చంపడం పాత మాట... వేటగాళ్లు తన బాటను మార్చుకున్నారు. వేట కుక్కలు తయారు చేసుకొని అటవీ జంతువులను హతమార్చుతున్నారు. ఇదే క్రమంలో గత కొన్ని రోజులుగా ఫారెస్ట్ అధికారులు ముమ్మరంగా దాడులు చేస్తున్నారు. రెండు రోజుల క్రితం పనపాకం సమీపంలో వేట కుక్కలతో గాయపడిన వన్యపాణిని అటవీశాఖ అధికారులు చికిత్స చేయించారు.. వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం పనపాకం గ్రామపంచాయతీలో వేట కుక్కలు హల్చల్ చేస్తున్నాయి. వేటగాళ్లు తమ రూటును మార్చుకొని వేట కుక్కలతో వేటాడడం అలవాటు చేసుకున్నారు. రాత్రి సమయాల్లో వేట కుక్కలతో అడవికి వెళ్లి కొన్ని ప్రాణులను హతమార్చి తీసుకొని వస్తున్నారు. ఈ క్రమంలో చంద్రగిరి మండలంలో వేట కుక్కలతో వేట వాడే సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఇదే క్రమంలో గత నెల రోజుల క్రితం టోల్ ప్లాజా సమీపంలో ఫారెస్ట్ అధికారులు వేటాడుతున్న వేటగాళ్లు ఇద్దరిని అరెస్టు చేసి వేట కుక్కలను సైతం స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన మర్చిపోకముందే చుక్కల దుప్పిపై దాడి చేస్తూ అడ్డుకున్న గ్రామస్తులు పైకి వేట కుక్కలు దూసుకెళ్లిన ఘటన గడ్డం వారి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. దుప్పిని వేట కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ అధికారులు సంఘటన స్థలం చేరుకొని, దుప్పిని రక్షించారు. ఈ ఘటనపై కొంతమంది గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఇది ఇలా ఉండగా వేట కుక్కలు గ్రామాల్లోని పశువులు, మేకలు, కోళ్లను కూడ వదలకుండా వరుసగా దాడులు చేస్తున్నాయి. వేట కుక్కలు నివారించేందుకు ఫారెస్ట్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆహారం నాణ్యత లోపిస్తే చర్యలు :హెల్త్ ఆఫీసర్



**తిరుపతి కార్పొరేషన్, మేజర్న్యూస్:** ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంలోని హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్లు సెంటర్లలో భక్తులకు ప్రజలకు వెక్కిరించే ఆహార పదార్థాలు నాణ్యత లోపించిన, ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కార్పొరేషన్ హెల్త్ అధికారి యువ అన్వేష్ రెడ్డి హెచ్చరించారు. నగర పరిధిలోని లక్ష్మీపురం కూడలిలోని బార్బీ క్యూ నేషన్, మరో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో నాణ్యత లేకుండా ఆహార పదార్థాలకు ఇస్తున్నారని ఫిర్యాదుతో మంగళవారం వాటిపై కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, జిల్లా ఫుడ్ సేఫ్టి ఆఫీసర్ మద్దిలేటి పాల్గొని ఆహార పదార్థాలను తనిఖీలు చేపట్టారు. కమిషనర్ ఆదేశాలతో హోటళ్లపై స్పెషల్ డ్రైవ్ తో తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. హోటల్లో తినుబండారాలు సరిగా లేకపోతే వెంటనే అధికారులు దృష్టికి తీసుకురావాలని నగర ప్రజలను కోరారు. వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాకం వరసిద్ధుని 2024 క్యాలండర్లు ఎమ్మెల్యే చే ఆవిష్కరణ



**ఐరాల, మేజర్న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ది వినాయక స్వామివారి 2024 నూతన సంవత్సర క్యాలండర్లును మంగళవారం పూతలపట్టు ఎమ్మెల్యే ఎం.ఎస్ బాబు చేతులు మీదగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కాణిపాకం ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ మోహన్ రెడ్డి ఆలయ అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి...మహాత్మా జ్యోతిరావు పూలే



**తిరుపతి, మేజర్న్యూస్ :** అణగారిన వర్గాల ఆశా జ్యోతి, సామాజిక అసమానతలను రూపు మాపేందుకు కృషి సల్పిన మహా పురుషుడు మహాత్మా జ్యోతి రావు పూలే అని జిల్లా కలెక్టర్ కే వెంకట రమణారెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహాత్మా జ్యోతిరావు పూలే 133వ వర్ధంతి సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార శాఖ వారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, డిఆర్ఓ పెంచల కిషోర్, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార ఇంఛార్జి అధికారి భాస్కర్ రెడ్డి ఇతర అధికారులతో కలిసి మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి, వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యావకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని పేర్కొన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడన్నారు. సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా, కాంతి రేఖగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, గిరిజన సంక్షేమ శాఖ అధికారి సూర్య నారాయణ, ఏబిసిడబ్ల్యుఓ కృష్ణయ్య, వెంకటేష్, జ్యోత్స్న, బిసి సంక్షేమ శాఖ, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్త్రీ విద్య కొరకు పూలే అలుపెరగని పోరాటం

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** 19వ శతాబ్దంలో స్త్రీ విద్య కొరకు అలుపెరగని పోరాటాలు చేసిన గొప్ప దార్శనికుడు, తత్వవేత్త, సంఘసంస్కర్త, సాంఘిక విప్లవ విప్లవకారుడు జ్యోతిరావు పూలే అని ఎస్వీ యు మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య జానకి రామయ్య అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు మంగళవారం ఎస్వీయూ లోని బీఈడీ కళాశాలలో ఏపీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్వీ యు మాజీ వైస్ చాన్సలర్ ఆచార్య జానకి రామయ్య, విద్యార్థులతో కలిసి పూలే చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి నివాళు లర్పించారు. డాక్టర్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ ఆనాటి సమాజంలో అంటరానితనం, మూఢనమ్మకాలు ఎక్కువగా విశ్వసించే వారని, వాటిని రూపుమాపాలంటే విద్య ఒక్కటే సరైన మార్గమన్నారు. తన సతీమణి సావిత్రిబాయి పూలే కి విద్య నేర్పి 1847లో బాలికల కొరకు పాఠశాలను స్థాపించిన సమ సమాజ స్థాపకుడు పూలే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పవన్, చందు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలు కొనసాగిద్దాం

**- వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** బడుగు బలహీన వర్గాలు ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగలో మంగళవారం మహాత్మా జ్యోతిరావు పూలే 133 వవర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆయన పోరాటాల ఫలితంగానే నేడు బలహీన వర్గాలకు సామాజికపరంగా కొంత మేరైనా హక్కులు లభిస్తున్నాయన్నారు. బలహీన వర్గాలకు పూర్తి స్థాయిలో రాజ్యాంగంలో పొందు పరచిన హక్కులు లభించాలంటే పూలే బాటలో నడవాలన్నారు. ఆయన ఆశయ సాధన కోసం బలహీన వర్గాలు మొత్తం ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలోనే బీసీ సహాయంతో అన్ని జిల్లాల్లో జ్యోతిరావు పూలే విగ్రహాలను ఏర్పాటు చేస్తామన్నారు. శ్రీకాళహస్తిలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి సహకారంతో పూలే విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మునిరాజారెడ్డి, మాధవరెడ్డి, శ్రీనివాసులు, లోకేష్, గోవర్ధన్ తదితర బీసీ నేతలు పాల్గొన్నారు.

# ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించుకొందాం

**- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్**

**కుప్పం, మేజర్ న్యూస్:**
కుప్పం ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే భరత్ ను ఎమ్మెల్యే గా గెలిపించుకొందామని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుదీర్ పేర్కొన్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డు, 8 వ వార్డు చిలేపల్లి సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా స్థానిక వార్డు కౌన్సిలర్ గణపతి,నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుప్పం మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడి ఆంధ్రప్రదేశ్ లో ప్రజలు సంతోషంగా ఉన్నారంటే అది జగనన్న ఘనత అని అన్నారు. ముఖ్యమంత్రి వైస్.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు ముందు ప్రదర్శించడం జరిగింది. సచివాలయ అభివృద్ధిలో డిబిటి





, నాన్ డిప్యూటీ మొత్తం 22,74,85,514 రూపాయలను అందించినట్లు వారు తెలిపారు. ఇది మన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని ప్రజలకు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్సీ భరత్‌ని మీ బిడ్డగా.. అన్నగా..తమ్ముడిగా ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. స్థానిక నేత భరత్ మన కుప్పం ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం మనతో మమేకమై అభివృద్ధి పనులను ముందుండి నడిపిస్తున్న నాయకుడిని మనము కచ్చితంగా భరత్ ని ఎమ్మెల్యేగా మంత్రిగా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటు చేసిన స్థానిక వార్డు కౌన్సిలర్ గణపతి, నాగరాజుని చైర్మన్ డా.సుధీర్ భినందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగన్న, మోహన్ రాం, అరవింద్, విజయ్, కో. ఆప్షన్ సభ్యులు, సర్దార్ భాషా, అడ్వైజరీ కమిటీ సభ్యులు వెంకట్రామయ్య,పార్టీ ప్రెసిడెంట్ లతమ్మ, ఊరి పెద్ద శ్రీనివాసులు సచివాలయ కన్వీనర్లు, ఆంజనేయ గుడి చైర్మన్ కుమరేషన్, కో.కన్వీనర్ జయశంకర్, వైసీపీ లీడర్లు, వివిధ హోదలోఉన్న నాయకులు, లబ్ధిదారులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ పూలే వర్ధంతి



**పలమనేరు, మేజర్ న్యూస్:**
సీఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకల లో పాల్గుని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ నాయకులు కోటేశ్వరరావు, విశ్వనాధ్ నాయుడు, కన్నయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే



**పలమనేరు, మేజర్‌న్యూస్:**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలేనని పలమనేరు తెలుగుదేశం పార్టీ నాయకుల పేర్కొన్నారు. పలమనేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతిబాపూలే వర్ధంతి వేడుకలను పట్టణ బీసీ సెల్ నాయకులు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సుబ్రహ్మణ్యం గౌడ్ జ్యోతిబాపూలే సేవలను కొనియాడారు. అనంతరం పట్టణ ప్రధాన కార్యదర్శి గిరిబాబు సైతం జ్యోతిరావు పూలే చేసిన సేవా కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు బ్రహ్మయ్య, నాగరాజు, మదన్, లోకేష్, వెంకటరమణ, చెన్నరాయప్ప, బాబా జాన్, అబ్దుల్లా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గుంతల పూడుస్తున్న పానాటూరు యువకులు

**- మానవత్వం చాటుకున్న యువకులు**

**గుడిపాల, మేజర్‌న్యూస్:**
బెంగళూరు, వయా వేలూరు జాతీయ రహదారి కొద్దిపాటి వర్షానికి గుంతలు ఏర్పడి వాహనదారులకు చాలా ఇబ్బందిగా కలగడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాల దృష్ట్యా పానాటూరు యువకులు చలించిన కలిసి రోడ్డు మరమ్మత్తు కావాల్సిన ముడి సరుకులను సొంత ఖర్చుతో ఏర్పరచుకొని రోడ్లు మరమ్మత్తులు పనులు పూర్తి చేశారు. ప్రతిరోజు కొన్ని వందల వాహనాలు ఆ రోడ్డు మార్గాన ప్రయాణాలు సాగిస్తున్నారని తరచు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో మరమ్మత్తులు చేయడం జరిగిందని యువకులు తెలిపారు. అనేకమంది ప్రయాణికులు ప్రయాణం చేస్తుండగా గుంతలను తప్పించబోయి ఎదురుగా వస్తున్న వాహనాలకు తగిలి ప్రమాదాలు జరుగుతుంది. రోడ్లలో ఏర్పడిన గుంతలను తప్పించబోయి అదుపుతప్పి పక్కకు పడిపోవడం జరుగుతుందని, ప్రమాదాల దృష్ట్యా ఉంచుకొని కొంతమంది యువకులు గుంతలను మరమత్తు పనులను చేపట్టారు. యువకులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.



## రబి పంటలపై సమీక్ష,రికార్డులను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**వరదయ్యపాలెం, మేజర్ న్యూస్:** వరదయ్యపాలెం మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ సిబ్బందికి రబి పంటల పై సమీక్ష ఏఓ సుహార్ లత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. గ్రామాలలోని పంటల సాగు వివరాలు అడిగి తెలుసుకు న్నారు. వరిలో ఆకుముడత ఎక్కువగా ఉన్న యెడల వాటి నివారణ చర్యలు ను రైతులకు తెలియజెప్పేలా సిబ్బందికి అవగాహన కల్పించారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎరువుల నిల్వలను తనిఖీ చేసి పంపిణీ చేశారు. ఎప్పటికప్పుడు నగదును బ్యాంక్ నందు జమ చేయాలని తెలియజేసారు. వర్షపాతం తగ్గితే రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా అవగాహన కల్పించాలని సూచించి,శాఖ పరమైన కార్యాచరణను తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్,రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## యుగంధర్‌ను పరామర్శించిన టిడిపి నేతలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్ ను వెదురుకుప్పం టిడిపి నాయకులు మంగళవారం పరామర్శించారు. తిరుపతి బోత్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న యుగంధర్ ను పరామర్శించి ధైర్యం చేకూర్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు బట్టే చాణిక్య ప్రతాప్, నియోజకవర్గ టిఎన్టియుసి అధ్యక్షుడు గాలి బాబు నాయుడు, జిల్లా టిఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి కావలి చక్రి తదితరులు పాల్గొన్నారు

## జగనన్నను ఆశీర్వదించండి

**-ఎంపీటీసీ మురళి**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలు తిరిగి ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేయాలని పెరుమాళ్ళపల్లి ఎంపీటీసీ సభ్యులు తోకల మురళి రెడ్డి కోరారు. మంగళవారం పెరుమాళ్ళపల్లి సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందిస్తున్న జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా చేయాలని ఆయన అన్నారు. అనంతరం జగనన్నే మా నమ్మకం కిట్లను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగరాణి, వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మనాభరెడ్డి, వైసిపి నాయకులు పరంధామ రెడ్డి, షణ్ముఖ రెడ్డి సచివాలయం సిబ్బంది సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో పూలే వర్ధంతి వేడుకలు

**పలమనేరు, మేజర్‌న్యూస్:**
అడుగు వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలను పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ టవర్ క్లాక్ వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అట్టడుగు వర్గాలకు పూలే చేసిన సేవలను కొనియాడుతూ ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ అద్దంకి రమణమూర్తి జిల్లా అధ్యక్షులు పూలే గోవిందస్వామి, జిల్లా గౌరవాధ్యక్షులు నంజుండప్ప, ఉపాధ్యక్షులు లక్ష్మి పతి యాదవ్, ఆనంద గౌండర్, జిల్లా ప్రచార కార్యదర్శి త్యాగరాజులు నియోజకవర్గ అధ్యక్ష ఉపాధ్యక్షులు బండి రాజశేఖర్, రాజేష్, పలమనేర్ అర్బన్ అధ్యక్ష ఉపాధ్యక్షులు చిన్నబ్బా, ఉదయ్ కుమార్, పలమనేరు రూరల్ మండలం అధ్యక్ష కార్యదర్శులు వేమన్న, ఈశ్వరయ్య గంగవరం మండల అధ్యక్ష కార్యదర్శులు, రామ్మూర్తి,



నాగరాజు గౌడు, వీకోట మండల అధ్యక్ష కార్యదర్శులు జయరాం గౌడ్, గోవిందస్వామి, పెద్దపంజాణి మండల అధ్యక్ష కార్యదర్శులు జీవి రామన్న, వెంకటరమణ, బైరెడ్డిపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు నటరాజన్, జీవా, జిల్లా ఉద్యోగ సంఘం నాయకులు లక్ష్మీపతి యాదవ్, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఓబుల రాజు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు గుర్రప్పతో పాటు బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మా ఓట్లును మా బూతులోనే పెట్టండి



**కుప్పం, మేజర్‌న్యూస్:** తమ వార్డులలో ఉన్న ఓట్లను వేరే వార్డులకు మార్చుకుండా తమ వార్డులోనే ఉండాలని మంగళవారం కుప్పం ఎన్నికల అధికారి శ్రీనివాసులు కి టీడీపీ నేతలు పిర్యాదు చేసారు.కుప్పం మున్సిపల్ ఏరియాలో ఉన్న 175 బూత్ తపాలారాజువీధి, నారాయణ స్వామి వీధిలో ఉన్న ఓటర్ లను కొత్తపేట 176,177వ బూత్ కు మార్చడం జరిగిందని .. కొత్తపేటకు సమందించిన 176,177 వ బూత్‌లో ఉన్న ఓటర్ లను 175 వ బూత్ అనగా నారాయణ స్వామి వీధి, తపాల రాజు వీధి కి మార్చడంతో మంగళవారం కుప్పం ఎన్నికల అధికారి శ్రీనివాసులుకి టీడీపీ నేతలు పిర్యాదు చేసారు. అలాగే కొత్తపేటకు సమందించిన ఓటర్లను ఆ బూత్ లోకే చేర్చాలని నారాయణ స్వామి వీధి, తపాల రాజు వీధిలో ఉన్న ఓటర్లను అదే బూత్ లోనే ఉండేటట్టు చేయాలని ఆ ఏరియాకీ సమందించిన తెలుగుదేశం పార్టీ యూనిట్ సభ్యులు ఆర్ ఆర్ రవి, ముకేశ్(అప్పు ), బూత్ కన్వీనర్లు మంజునాథ్, దయాకర్‌లు కోరారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం జ్యోతిరావు పూలే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.బడుగు బలహీన వర్గాల హక్కులకై పోరాడి అండగా నిలిచిన పోరాట యోధుడు, విద్య ద్వారానే సమాజాభివృద్ధి అని నమ్మి ఆ దిశగా కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త, సమాజంలోని వర్ణ వివక్షను అన్యాయాలను రూపు మాపటానికి తన జీవితాన్ని ధారబోసిన మహాత్ముడు,భారతదేశ ఆధునిక వైతాళికుడు జ్యోతిరావు పూలే అని ఈ సందర్భంగా పలువురు పూలేని కొనియాడారు. పూలే బాటలో ప్రతి ఒక్కరూ నడచి,ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యంపిపి రెడ్డెప్ప, మండల కో ఆప్షన్ మెంబర్ రహంతుల్లా, సుధాకర్, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి సేవలో సినీ హీరో సాయి ధరమ్ తేజ్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దక్షిణ కైలాసం శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు కార్తీక మాసం సందర్భంగా తెలుగు సినీ హీరో సాయి ధరమ్ తేజ్ విచ్చేశారు. శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు, అనంతరం స్వామి అమ్మవార్లు ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేసి దక్షిణామూర్తి సన్నిధి వద్ద వారికి శేష వస్త్రాలతో సత్కరించి స్వామి అమ్మవార్లు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్వో సతీష్ మాలిక్, రవి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, సుబ్రహ్మణ్యం,సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, పట్టణ ప్రముఖులు సురా వారి సురేష్, సుధీర్, సునీల్, ప్రసాద్, ఈశ్వర్ సాయి,వేద పండితులు, మరియు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మంచి పాలన కొనసాగిస్తున్న జగనన్న కావాలా లేక మాయమాటల చంద్రబాబు కావాలా

### - 2024 లో ఎన్నికలలో వైఎస్ఆర్సిపిని ఆశీర్వదించండి - ప్రజలను కోరిన ఎమ్మెల్యే వెంకటే గౌడ

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు మున్సిపాలిటీకి సంబంధించిన టి.ఎస్ అగ్రహారం సచివాలయ పరిధిలోని 12 వ వార్డు నందు " గడప గడపకు మన ప్రభుత్వం " కార్యక్రమం టి. ఎస్.అగ్రహారం, శ్రీ నగర్ కాలనీ, చరకకాలనీ,బ్యాంకర్స్ కాలనీ,బాలాజీ కాలనీ, బోడి రెడ్డి పల్లి కాలనీలలో ప్రజల ఇంటి గడపల వద్దకు వెళ్లి జగనన్న ప్రభుత్వం లో జరుగుతున్న అభివృద్ధి,చేస్తున్న సంక్షేమం గురించి వివరించి 2024 ఎన్నికల్లో ప్రజలు వైఎస్సార్ సీపీ ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ కోరారు. ముందుగా టి.ఎస్ అగ్రహారంలోని శ్రీ సుబ్రహ్మణ్యం స్వామిని దర్శించుకున్నారు..పలమనేరు మున్సిపాలిటీలోని గంటావూరు సచివాలయం వద్ద "వై ఏపీ నీడ్స్ జగన్" కార్యక్రమంలో పాల్గొని అనంతరం వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చంద్రబాబు హయాంలో ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు అధికారుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఈ క్రమంలో లంచం కూడా ఇవ్వాల్సిన పరిస్థితి. కానీ.. జగనన్న ప్రభుత్వంలో లంచాల ప్రస్తావన లేదు.. మధ్యవర్తుల బెడద లేదు. వాలంటీర్లు మీ ఇంటి దగ్గరికి వచ్చి పథకాలు అందిస్తున్నారు. డబ్బులు నేరుగా మీ అకౌంట్‌లో పడుతున్నాయి. ఇంత మంచి పాలన ఇస్తున్న జగనన్నే మళ్లీ సీఎం కావాలా లేక మాయమాటల చంద్రబాబు కావాలా? అని ప్రజలని కోరడమైనది. అలాగే సచివాలయ పరిధిలో మన జగనన్న ప్రభుత్వంలో జరిగిన,జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఆయన వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ చాముండేశ్వరి సుధాకర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రహీం ఖాన్ రవి జెసిఎస్ కన్వీనర్ కోదండరామయ్య, గంగమ్మ గుడి డైరెక్టర్ రెడ్డప్ప రెడ్డి తో పాటు సచివాలయం కన్వీనర్లు కోఆప్షన్ నెంబర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## కాణిపాకం గణనాధుని సేవలో పూతలపట్టు ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభుశ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారిని పూతలపట్టు ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు మంగళవారం దర్శించుకున్నారు. స్వామివారి సందర్శనార్థం విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆలయ సంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి, ఆలయ ఎఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపర్ డెంట్ కోదండపాణి, అర్చకులు, వేదపండితులు స్వాగతం పలికారు.తరువాత వారు స్వామివారి సేవలో పాల్గొని స్వామివారి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. అనంతరం వారికి వేదపండితులు అశ్వరచన చేసినతరువాత ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ ఎ. మోహన్ రెడ్డి చేతులు మీదగా స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాలు, శేషవస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో టెంపుల్ ఇన్ స్పెక్టర్ పి.బాబు తదితరులు పాల్గొన్నారు.

## కేఎస్ గిరిబాబును పరామర్శించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ రామచంద్రాపురం మండలం నెత్త కుప్పం పంచాయతీ.. ఎల్వీపురంకు చెందిన పోలీస్ కానిస్టేబుల్ కె.ఎస్.గిరిబాబును తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మంగళవారం పరామర్శించారు. స్విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గిరిబాబుకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు తుడా ఛైర్మెన్ సూచించారు. సర్జరీ చేయాల్సి ఉందని డాక్టర్లు మోహిత్ రెడ్డికి తెలిపారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గిరిబాబు తండ్రి, వైఎస్ఆర్సీపీ నాయకులు సుధాకర్ రెడ్డి, కుటుంబ సభ్యులను మోహిత్ రెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. తిరుపతి క్రైమ్ బ్రాంచ్ లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గిరిబాబు సోమవారం రాత్రి బైక్ లో వెళుతూ మడపం పల్లి వద్ద ప్రమాదానికి గురయ్యారు. మోహిత్ రెడ్డి వెంట కొత్తవేప కుప్పం సర్పంచ్ బోడిరెడ్డి హిమాల్ రెడ్డి ఉన్నారు.

# దళితుల ద్రోహి జగన్ రెడ్డి

**- అంబేద్కర్ విదేశీ విద్యకు పేరు మారుస్తారా...? - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగన్మోహన్ రెడ్డి ఒకటేనా..?**
**- ఎస్సీ కార్పొరేషన్ నిధులు ఏమైనట్టు...? - టిడిపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**



**కుప్పం, మేజర్ న్యూస్:** దళితుల కోసం గత తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన 28 పథకాలను తీసివేసి రాష్ట్రంలోని దళితులను మోసం చేసిన దళిత ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ డా. కంచర్ల శ్రీకాంత్ విమర్శించారు. మంగళవారం కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని వడ్డీపల్లి లో 6వ రోజు " గతం గుర్తు చేసుకుందాం... బాబు రుణం తీర్చుకుందాం... కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం, సమన్వయ కమిటీ కన్వీనర్ చంద్ర శేఖర్,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్ బాబు, మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. మహిళలు, తెలుగు తమ్ముళ్లు డబ్బు వాయిద్యాలతో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఘనస్వాగతం పలికారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇటీవల ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు వివరిస్తూ ఇంటింటికి వెళ్లి ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ... దళిత బిడ్డలు విదేశాల్లో చదువుకోవాలని గొప్ప ఆలోచనతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు అంబేద్కర్ విదేశీ విద్య పథకానికి శ్రీకారం చుట్టారని, ప్రభుత్వం మారి వైసిపి అధికారంలోకి వచ్చాక పేరు మార్చి జగనన్న విదేశీ విద్య అని పేరు మార్చారే తప్ప ఆచరణ లో లేదన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగన్మోహన్ రెడ్డి ఇద్దరు ఒకటేనా అని ప్రశ్నించారు. ఇలా పేరు మార్చడం విన్నప్పటి నుంచి నా కడుపు రగిలిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని రాసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు మార్చడం సరికాదన్నారు. దళితుల కోసం గత తెలుగుదేశం ప్రభుత్వం సుమారు 28 పథకాలను ప్రవేశపెడితే నేడు ఆ పథకాలు ఇత్తేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిది అన్నారు. దళితుల ద్రోహి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. టిడిపి అధికారంలో ఉన్న సమయంలో ఎస్సీ కార్పొరేషన్ కు రూ. 1000 కోట్లు నిధులు కేటాయించిన ఘనత టిడిపి అధినేతదే అన్నారు. దళితుల కు అండదండలుగా చంద్రబాబు ఉంటే జగన్ మోహన్ రెడ్డి కేవలం దళితులను ఓటు బ్యాంకుగా చూస్తున్నారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తూ మరొక అడుగు ముందుకు వేసి హత్యలు చేసి డోర్ డెలివరీలో చేసిన వ్యక్తి నేడు శాసనమండలికి రావడం బాధాకరంగా ఉందన్నారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర మొత్తం కుప్పం వైపు చూసేలా చంద్రబాబుకు లక్ష మెజారిటీ ఇవ్వాలని కోరారు. 2024 ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం వస్తే పథకాలు రద్దు చేస్తారంటూ వైసీపీ తప్పుడు ప్రచారాలను నమ్మొద్దన్నారు. మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ఎలా ప్రవేశపెడతారన్న అనుమానం అవసరం లేదని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు రాష్ట్రంలో సంపదను సృష్టించి పథకాలు అమలు చేయడంలో దిట్టని ప్రజలకు వివరించారు.

# కుప్పంలో లక్ష మెజార్టీ లక్ష్యం... 2024 లో మళ్ళీ టీడీపీదే అధికారం-ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్ న్యూస్ :** టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు 2024లో కుప్పంలో లక్ష ఓట్లు మెజార్టీ లక్ష్యంగా టిడిపి శ్రేణులు ముందుకు సాగుతున్నారని..ప్రజలు అండగా ఉండి ఆశీర్వదించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బాబు షూరిటీ.. భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని వడ్డిపల్లె గ్రామంలో మంగళవారం గతం గుర్తు చేసుకుందాం బాబు రుణం తీర్చుకుందాం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పం ఇంచార్జ్ పి.ఎస్ మునిరత్నం, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఇంటింటికి వెళ్లి టిడిపి మినీ మ్యానిఫెస్టో పై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో వడ్డిపల్లి గ్రామంలో సిసి రోడ్లు వేసి, తాగునీటి ట్యాంకు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.అయితే వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం మురుగునీటి కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో రోడ్లపైనే మురుగునీరు నిల్వ ఉంటూ ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికార పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే కనీసం



మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

**అధ్వానంగా మున్సిపాలిటి.. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆగ్రహం:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కు టిడిపి ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సూచించారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం లేదని కనీసం మురుగునీటి కాలువలని కుడా శుభ్రం చేసే పరిస్థితుల్లో లేరని..దీని కారణంగా మున్సిపాలిటీలో ప్రజలు విష జ్వరాల బారినపడి ఆసుపత్రుల పాలవుతున్నారని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మండిపడ్డారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పలు వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్లపై ప్రవహిస్తున్న మురుగు నీటిని చూపించి వీటినైనా శుభ్రం చేయండి అంటూ మున్సిపల్ చైర్మన్‌తో పాటు చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ కు ఆయన సూచించారు. వైసిపి వచ్చిన తర్వాత కుప్పంను మున్సిపాలిటీగా చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారని ... మరీ ఈ దుస్థితి ఏమిటి ప్రజలకు అని ఆయన ప్రశ్నించారు. కుప్పంలో పారిశుద్ధ్యం అధ్వానంగా మారడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు అన్నారు. సవాళ్లు,విమర్శలు పక్కన పెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కుప్పం టిడిపి ఇన్చార్జ్ పి.ఎస్ మునిరత్నం, మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు రాజకుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సతేంద్ర శేఖర్, గోపీనాథ్, డాక్టర్ వెంకటేష్, కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహణ కార్యదర్శి చెక్కు నత్తం మణి, జె కె సంతోష్, మురళి, వేడి, చిన్నయ్య, ఐ టి డి పి బాలాజీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన నియోజకవర్గ బాధ్యులు త్వరగా కోలుకోవాలని పూజలు



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటినగరం బంగారమ్మ సన్నిధిలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ యుగంధర్ పొన్నకు ఆపరేషన్ విజయవంతమైనందుకు, త్వరగా కోలుకొని నియోజకవర్గ ప్రజలకు అండగా నిలబడుటకు, ఆయురారోగ్యాలు బంగారమ్మ ప్రసాదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాజేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తిరిగి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షురాలు సెల్వి టౌన్ ఉపాధ్యక్షులు సూర్య నరసింహులు, మణికంఠ, చిరంజీవి. ప్రధాన కార్యదర్శి, శివ ప్రసాద్, మహేంద్ర, సంయుక్త కార్యదర్శి మీన, శివ, కార్యదర్శి బాల, పవన్ కళ్యాణ్ వీరాభిమాని రూప శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా వార్డు బాట



**కుప్పం, మేజర్‌న్యూస్:**
మున్సిపల్‌లో ప్రజా సమస్యలు పరిష్కారం కోసమే వార్డుబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుదీర్ పేర్కొన్నారు.కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని 22 వ వార్డు ఇంచార్జ్ కో ఆప్షన్ సభ్యులు అరుల్ ఆద్వర్యంలో హెచ్.పి రోడ్‌లో వార్డు బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.మున్సిపల్ చైర్మన్ డా. సుధీర్ వార్డులో ప్రతి ఇంటికి వెళ్ళి సమస్య పరిష్కారం దిశగా ప్రతి కుటుంబాన్ని కలవడం జరిగింది. మంగళవారం వార్డుబాటకు వచ్చిన వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు రంగన్న, మోహన్‌రాం, సయ్యద్ అలీ, ఆంజనేయస్వామి గుడి చైర్మన్ కుమరేషన్, సచివాలయ కన్వీనర్లు రాజా,, స్థానిక వైసీపీ లీడర్ మురళీధర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబంది, ఐసిడిఎస్ సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎం నర్సులు, స్థానిక వైఎస్ఆర్సిపి లీడర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ వద్ద గొప్ప పాట కచేరి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**
కార్వేటి నగరం వెలసిన గ్రామ దేవత శ్రీ బంగారమ్మ ఆలయంలో తమిళ కార్తీక్ నెల రెండవ మంగళవారం సందర్భంగా ఆలయంలో ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద పొంగలు పెట్టి నైవేద్యం సమర్పించారు, ఆలయం వద్ద రాహుకాలం పూజలు దీపారాధన కుంకుమార్చనలు నిర్వహించారు. ఆలయం వద్ద కార్వేటి నగరంకి చెందిన ఆలయం వద్ద శంకర్ వారి బృందంచే గొప్ప భక్తి గీతాలను నిర్వహించారు. అనంతరం వారి బృందాన్ని ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ పిళ్ళై, ఉపాధ్యక్షులు రంగనాథ మొదలియార్, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక కార్యక్రమం

**గుడిపాల, మేజర్ న్యూస్:**



గుడిపాల మండల కేంద్రంలో పానాటూరు గ్రామపంచాయతీ నందు అంతర్జాతీయ స్త్రీ హింస వ్యతిరేక కార్యక్రమాన్ని వెలుగు సి సి లోకనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహిళా సంఘ సమాఖ్య ఏపిఎం సుధారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ మహిళలు ప్రతి ఒక్కరూ చదువుపై శ్రద్ధ చూపాలని తెలిపారు సమాజంలో స్త్రీలను జరిగే అన్యాయాలను అరికట్టాలని మహిళలకు సూచించారు.స్త్రీలు, పురుషుల సమాన హక్కు కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి గ్రామంలో బాల్య వివాహాలు నిర్మూలన చేయాలని స్త్రీలకు సమాజంలో గౌరవం ఇవ్వాలని ఆమె తెలిపారు. రక్తహీనత, బాలికల విద్య , పలు అంశాలపై అవగాహన కల్పించారు . ప్రతి ఒక్క మహిళలు చదువుకుంటే సమాజంలో ప్రయోజకులు అవుతారని ఆమె తెలిపారు . సమాజంలో పురుషులు సమానంగా స్త్రీలను గౌరవించాలని ఆమె తెలిపారు .సంఘం సభ్యుల ద్వారా స్త్రీల పట్ల అవగాహన ప్రతిజ్ఞ నిర్వహించారు. స్త్రీల వ్యతిరేక దినం ప్రతి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని సూచించారు .ఈ కార్యక్రమంలో ఏపిఎం సుధారాణి ,వెలుగు సిసి లోకనాథరెడ్డి ,సంఘమిత్ర సంఘం సభ్యులు ఆశా వర్కర్లు, మహిళా పోలీస్, ఏఎన్ఎంలు ,అంగన్వాడి ఉపాధ్యాయులు ,సంఘం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**కుప్పం, మేజర్ న్యూస్:**
మహాత్మ జ్యోతిరావు పూలే 198వ వర్ధంతి వేడుకలును కుప్పం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో కుప్పం మున్సిపాలిటీ 7వ వార్డు వడ్డపల్లి గ్రామంలో ఘన నివాళులు అర్పించారు.జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు, బడుగ, బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం నడుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ,నియోజకవర్గ ఇంచార్జి పీ.ఎస్ మునిరత్నం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మురళి, వైద్యం శాంతారాం, ఈశ్వర్, చెక్కునత్తం మణి, కాణిపాకం వెంకటేష్, జే కే సంతోష్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**



కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నాడు - నేడు నిధులను సక్రమంగా వినియోగించండి: డీఈవో శేఖర్



**పుత్తూరు, మేజర్‌న్యూస్:**
నాడు నేడు కింద విడుదల చేసిన నిధులను అంగన్వాడి స్కూల్ లకు మరమ్మత్తుల రూపంలో సక్రమంగా వినియోగించి బాగు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ తెలిపారు మంగళవారం పుత్తూరు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నాడు నేడు నిధుల వినియోగంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ నాడు నేడు పనులు చేసుకోవలసిన క్రమం తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కమిటీల ఏర్పాటు పనుల క్రమం ఒప్పంద పత్రం ఫండ్స్, రిజిస్టర్లు నిర్వహించవలసిన విధానం గురించి ప్లానింగ్ కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డి, టెక్నికల్ సపోర్ట్ ఎక్స్పర్ట్ రాజేష్, మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి షరీఫ్ వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ఎంఈఓలు సిడిపిఓల్ను, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ వర్కర్లు మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# జగన్ అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రం అధోగతి పాలైంది

**గంగవరం, మేజర్‌న్యూస్:** జగన్ యొక్క అనాలోచిత నిర్ణయాలతోనే రాష్ట్రం అధోగతి పాలైందని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మూడవరోజు మండలంలోని కలగటూరు పంచాయతీ అరసనపల్లి, హరిజనవాడ, కలగటూరు, తాళప్పల్లి, తమ్మిరెడ్డి పల్లెలో ఆయన పర్యటించారు. ఈ నేపథ్యంలో కలగటూరు పంచాయతీ సర్పంచ్ ఈశ్వరమ్మ, జనసేన మండల అధ్యక్షులు మంజులచంద్ర ఆధ్వర్యంలో టీడీపీ పార్టీ గంగవరం మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడు అధ్యక్షతన ఆయన ప్రజలలో మమేకమై బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ అనే కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పర్యటించిన మాజీ మంత్రి అమరనాథ రెడ్డికి గ్రామస్తులు మహిళలు మంగళ హారతులతో అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా అరసనపల్లి



గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూగత నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేసి మన బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం అన్నారు.

**సీనియర్ నాయకులు మునివెంకటప్పకు నివాళు లర్పించిన.. మాజీ మంత్రి**

మండలం పరిధిలోని తాళ్లపల్లి పంచాయతీ ఏడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోలార్ ముని వెంకటప్ప మృతికి మాజీ మంత్రి అమర్నాథరెడ్డి మంగళవారం సంతాపాన్ని తెలియజేశారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తున్న ఆయన వెంకటప్ప మృతి విషయం తెలుసుకుని వారి స్వగ్రామానికి చేరుకున్నారు. వెంకటప్ప భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రతాప్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటరమణారెడ్డి, ప్రసాద్ నాయుడు, హరి, రామ్మోహన్ నాయుడు, యుగంధర్ మరియు కలగటూరు పంచాయతీ నాయకులు రాజేంద్ర రెడ్డి, సర్దార్, శివాజీ, శివారెడ్డి, నాగేంద్ర బాబు, అశోక్, లక్ష్మి నారాయణ, మంజు, శ్రీనివాసులు,అదేవిధంగా తమ్మిరెడ్డిపల్లి చెందిన నాయకులు వినోద్ కుమార్, శ్రీనివాసులు(బాబు), నవీన్, నాగిరెడ్డి, రవికుమార్ రెడ్డి, శంకర్ రెడ్డి, రెడ్డి మహేష్, పవన్ కుమార్, నవీన్, జనసేన నాయకులు దిలీప్, చందు, బాబు, సుందర్, రాము, గూద చంద్ర, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ పూలే జయంతి వేడుకలు



**పలమనేరు మేజర్ న్యూస్**

వైసీపీ ఆధ్వర్యం లో సమాజంలో అణగారినవర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది "మహాత్మా జ్యోతిరావు పూలే" వర్ధంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ పలమనేరు నియోజకవర్గం నందు ఎమ్మెల్యే ఎన్.వెంకటేగౌడ తమ పార్టీ నాయకులు తో కలిసి నివాళులు అర్పించారు ..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహాత్మా జ్యోతిరావు పూలే గారి లాంటి మహనీయుని ఆశయాలను, ఆలోచనలను ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న రాష్ట్రములో అమలు చేస్తున్నారు. ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జగనన్న ప్రభుత్వంలో సముచిత న్యాయం జరిగింది. పూలే గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తున్న జగనన్నను మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ చాముండేశ్వరి సుధాకర్ తో బీసీ సంఘము నాయకులు పాల్గున్నారు

## సంతవేలూరు లో సంక్షేమ పథకాలు పట్టిక ఆవిష్కరణ



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్**

సంతవేలూరు సచివాలయం ఆవరణలో సంతవేలూరు సర్పంచ్ నందయ్య, కువ్వాకొల్లి సర్పంచ్ చంద్రయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు జడ్పీటీసీ వెంకటేశ్వర్లు,రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు,స్థానిక ఎంపీటీసీ మణి ,వైసీపీ మండల కన్వీనర్ నాయుడు దయాకర్ రెడ్డి,జేసీఎస్ కన్వీనర్ కే వెంకటయ్య(చిన్న),ఏఎంసి వైస్ చైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి,నాయకులు దామోదర్ రెడ్డి,లక్ష్మణరెడ్డి,పరాందామరెడ్డి,పాల్గొన్నారు. ఈ సందర్భంగా సచివాలయం నందు అధికారులు,నాయకులు సంక్షేమ పథకాల పట్టిక ను ఆవిష్కరించారు. సంతవేలూరు సచివాలయం పరిధిలో ప్రత్యక్ష నగదు బదిలీ(%ణదీ%)ద్వారా 25రకాల సంక్షేమ పథకాల ద్వారా 27,78,66,816/- లు అందించగా, పరోక్ష ప్రయోజనాలు (%అశీఅ ణదీ%)8 పథకాల ద్వారా ? 10,64,79,881/- మొత్తం కలిపి 38,43,46,697/-రూపాయలు అందించారని ప్రజలకు,వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్ చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం మురళీ,పంచాయతీ కార్యదర్శి హబీబ్,సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో పూలే వర్ధంతి వేడుకలు

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:**

బీసీల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, మంగళవారం నివాళు లర్పించారు. తిరుపతి రూరల్ మండలం లోని రఘునాథ్ రిసార్ట్స్‌లోని తిరుపతి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా బీసీల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలసి నివాళులు అర్పించిన అనతరం ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచాన్ని కాపాడేది ప్రకృతి వ్యవసాయమే

**- రైతు సాధికార సంస్థ సీఈఓ రామారావు**



**పెనుమూరు, మేజర్ న్యూస్:**

ప్రపంచాన్ని కాపాడేది ఆరోగ్యాన్ని ఇచ్చేది ప్రకృతి వ్యవసాయమేనని రైతు సాధికార సంస్థ రాష్ట్ర కార్యనిర్వహణాధికారి రామారావు అన్నారు. మంగళవారం 8 దేశాల ప్రతినిధులతో పెనుమూరు మండలం చార్వా గాని పల్లె ప్రకృతి వ్యవసాయ రైతులు మణెమ్మ, రామానాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు దృష్టిసారించాలని పిలుపునిచ్చారు. స్వయం సహాయక సంఘాలు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ప్రకృతి వ్యవసాయాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎనిమిది దేశాలకు చెందిన ప్రతినిధులు రాష్ట్ర రైతు సాధికార సంస్థ రాష్ట్ర అధికారులు రామారావు జాకీర్, రాము జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వాసు నాంచారమ్మ లక్ష్మి ,ధనలక్ష్మి సుధాకర్ నాయుడు ,హరికృష్ణా రెడ్డి వెంకటేష్, మనెమ్మ, జయ ప్రకాష్, స్థానిక ప్రకృతి వ్యవసాయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే అభివృద్ధి సాధ్యం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ప్రజల సంక్షేమం కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నవరత్న పథకాలతో ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటున్న ఘనత ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కిందని మండల ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి అన్నారు. మంగళవారం పెనుమూరు మండలంలోని కామ చిన్నయ్య పల్లి సచివాలయ పరిధిలో జగనన్న మళ్లీ ఎందుకు కావాలని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రజాసంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మన జగనన్నకి దక్కిందని అలాంటి జగన్ అన్న మళ్లీ 30 ఏళ్ల పాటు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి గానే ఉండేందుకు ప్రతి



ఒక్కరు కృషి చేసిన తమ అమూల్యమైన ఓటును జగనన్నకి ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం గృహసారంతో కలిసి గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జడ్పిటివి సభ్యులు జి. దొరస్వామి యాదవ్, సింగల్ విండో అధ్యక్షులు గోవిందరెడ్డి, నల్లబోతు భూపతి నాయుడు, దొండపాటి మునికృష్ణమ నాయుడు, గంధం ముని, కామ చిన్నయ్య పల్లె ఎంపీటీసీ సభ్యురాలు వాణిశ్రీ, తాటి మొకుల పల్లె ఎంపిటిసి సభ్యుడు శివలింగం, భీమినేని సుధాకర్ నాయుడు, కంబాల చేను సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు వాటర్ ట్యాంక్ ద్వారా త్రాగునీరు పంపిణీ

**- కలవ గుంట భరత్ రెడ్డి**



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** జాతీయ వినియోగదారులు హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి గిరిజనుల దాహార్తి తీర్చారు. ఎంతో గొప్ప మనసుతో తమ దాహార్తి తీర్చిన కలవగుంట భరత్ రెడ్డినీ గిరిజనులు అభినందించారు. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. తొట్టంబేడు మండలం శేషమనాయుడుకండ్రిగ పంచాయతీ పరిధిలోని గిరిజన కాలనీలో 70కుటుంబాల గిరిజనులు నివాసం ఉంటున్నారు. వరు గత కొంతకాలంగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. వరు తాగే నీటిలో క్లోరిన్ శాతం అధికంగా ఉండటంతో రైతుల పొలాల వద్దకు వెళ్లి తాగు నీరు తెచ్చుకోవాల్సి వస్తోంది. ఇక్కడ బోర్లు వేసినా ఫలితం కనిపించడం లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి ట్యాంకులోకి బోరు ద్వారా మురుగునీరు కలుస్తోందని గిరిజనులు వాపోతున్నారు. ఈ సమస్య పలు పర్యాయాలు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదు. దీంతో వారు తాగునీటి కోసం రైతుల పొలాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఈ సమస్య పత్రికల్లో ప్రచురితం కావడంతో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి స్పందించారు. శేషమనాయుడు కండ్రిగ గిరిజనులకు ట్యాంకు ద్వారా మినరల్ వాటర్ పంపి సమస్య తీర్చారు. అధికారులు స్పందించి శేషమనాయుడుకండ్రిగ గిరిజనుల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కలవగుంట భరత్ రెడ్డి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతి

**రొంపిచెర్ల, మేజర్ న్యూస్:** మండలంలో మహాత్మా జ్యోతిరావ్ పూలే వర్ధంతిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం, ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట జ్యోతిరావ్ పూలే చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి బంగారు నారాయణస్వామి, మండల అధ్యక్షుడు జి.నూరేషా, విద్యావేత్త డాక్టర్ రఘునాథ్ లు మాట్లాడుతూ సామాజిక అసమానతలపై అలుపెరగని పోరాటం చేసి అణగారిన వర్గాల ప్రజల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయులు జ్యోతీరావ్ పూలే అని కొనియాడారు. మూఢచారాలపై తిరుగుబాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. స్త్రీ విద్య అవసరమని వారికి విద్యాలయాలు, వసతిగృహాలు ఏర్పాటు చేశారని అన్నారు. అలాగే వితంతువులకు, వృద్దులకు శరణాలయాలు ఏర్పాటు చేసి వారి జీవితాలలో వెలుగు నింపారని అన్నారు. కుల, మత, భేద, వర్ణ వర్గాలు లేకుండా దళిత, మైనార్టీ, కార్మిక వర్గాల ప్రజల జీవితాలకు అండగా నిలిచి పేద ప్రజల ఆశాజ్యోతి గా నిలిచారని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు వల్లిపాగు ధనంజయ, ప్రజా సంఘాల నాయకులు మల్లేపల్లి వెంకటేష్, మీనాక్షి, రాజన్న, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మునికృష్ణమాచారి, వేణుగోపాలాచారి, చంద్రశేఖర్ ఆచారి, మైనార్టీ నాయకులు సైఫుల్లా ఖాన్, బావాజీ, చాను, ఆఫీజ్, నాయూం, అరబ్ ఖాన్, అంజాద్, దద్దాల మునస్వామి నాయుడు, ఆనంద రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఓటు బ్యాంకింగ్ గా మిగిలిపోయారు



**తిరుపతి, మేజర్ న్యూస్ :**
బీసీలు ఓటు బ్యాంకు గా నిలిచిపోయారని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు టి గోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా బాలాజీ కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ సమాజంలో అత్యధిక శాతం జనాభా గల బీసీలు 60 శాతం ఓట్లు కలిగి ఉన్నారని స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలు గడిచిన కేవలం ఓటు బ్యాంకుగా మిగిలిపోయారని తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలు జనాభా కనుగొనగా రాజ్యాధికారంలో భాగం కల్పించాలని వివరించారు. జ్యోతిరావు పూలే ఆశయ సాధన కోసం తమంత కృషి చేస్తామని తెలియజేశారు. అనంతరం బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ రెండు సంవత్సరాల ముందే బిసి జన ఘనాన్ని చేపట్టి ఎస్సీ ఎస్టీ బీసీ జనాభా కనుగొనగా 63% రిజర్వేషన్ ఆమ్లెట్ చేయడం జరిగిందని గుర్తు చేశారు దేశానికి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. బీహార్ ముఖ్యమంత్రిని ఆదర్శంగా తీసుకొని దేశంలో అన్ని రాష్ట్రాల్లోనూ చట్టబద్ధంగా శాస్త్రీయంగా బీసీ జనగణాన్ని చేసి బిసి జనాభా కనుగొనగా రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఓబీసీ సంఘం అధ్యక్షుడు బడి సుధా యాదవ్, టీటీడీ ఉద్యోగుల సంఘం నాయకుడు వంకి పురంపవన్, దేవరాజులు బాబురావు, సుబ్రహ్మణ్యం . పాల్గొన్నారు.

## పంచుకుందాం రా... పరిచయ కార్యక్రమం

**పలమనేరు మేజర్ న్యూస్**
పలమనేరు రచయితల సంఘం వారి ఆధ్వర్యంలో సుప్రసిద్ధ కవి కృపాకర్ పొనుగోటి కవితా సంపుటి " పంచుకుందాం రా..." పరిచయ కార్యక్రమం గంగవరం, సాయి గార్డెన్ సిటీలోని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళా మందిరంలో డిసెంబర్ 3 ఆదివారం ఉదయం 10:30కు నిర్వహించబడుతుంది అని పలమనేరు రచయితల సంఘం గౌరవ అధ్యకులు ఆర్.మాధవ్, ప్రధాన కార్యదర్శి డి. కుమార స్వామి రెడ్డి తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడు సంయుక్త పత్రికా ప్రకటన లో తెలిపారు. ఈ కవిత్వ సంపుటిని ప్రముఖ సాహితీ విమర్శకులు డాక్టర్ కవితశ్రీ సభకు పరిచయం చేస్తారని, ప్రముఖ కవులు డి. కుమార స్వామి రెడ్డి, దోర్నాదుల సిద్ధార్థ ఈ కవిత్వ సంపుటిని సమీక్షిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి జూపాక సుభద్ర, ప్రముఖ సాహితీవేత్త, హైదరాబాదు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత శ్రీ పల్లిపట్టు నాగరాజు, శ్రీ బాబి (విరసం), తెలుగు కన్నడ రచయిత శ్రీ జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, శ్రీ గంటా మోహన్ (అభ్యుదయ రచయితల సంఘం), శ్రీ యుగంధర్, శ్రీ గిరిధర మూర్తి (జన విజ్ఞాన వేదిక) హాజరవుతారని తెలిపారు. అనంతరం " బహుజన సాహిత్యానికి ఒక మేలిమి చేర్పు- పొనుగోటి కృపాకర్ కవిత్వం" అనే అంశం పై చర్చా కార్యక్రమం, పాఠకులతో ముఖాముఖి ఉంటుందని ఈ కార్యక్రమములో స్థానిక పాల్గొంటారని, ఈ సందర్భంగా కవి కృపాకర్ పొనుగోటి తన సాహిత్యనేపథ్యం వివరిస్తారని తెలిపారు. సాహిత్యాభిమానులందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

# పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్‌కు బెస్ట్ ప్రోగ్రామ్స్ జాతీయ అవార్డు

**తిరుపతి, మేజర్ న్యూస్ :**
ప్రజాసంబంధాల వ్యాప్తి కోసం ఉత్తమ కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా(పిఆర్ఎస్ఐ) తిరుపతి చాప్టర్‌కు జాతీయ స్థాయిలో అవార్డు లభించింది. న్యూఢిల్లీలోని జన్‌పథ్ రోడ్డులో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో సోమవారం జరిగిన 45వ అంతర్జాతీయ ప్రజాసంబంధాల ఉత్సవం ముగింపు కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. రాజ్యసభ ఎంపీ డా. సోనాల్ మాన్‌సింగ్ చేతులమీదుగా ఈ అవార్డును తిరుపతి చాప్టర్ ఛైర్మన్ శ్రీనివాసరావు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల శాఖ అంబాసిడర్ రాజశేఖర్, పిఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డా. అజిత్ పాథక్, ఉపాధ్యక్షుడు యుఎస్.శర్మ, సెక్రటరీ జనరల్ పిఎల్‌కె.మూర్తి పాల్గొన్నారు.

పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ 30 సంవత్సరాలుగా ప్రజాసంబంధాల వ్యాప్తికి విశేషంగా కృషి చేస్తోంది. పలు సంస్థల పిఆర్వోలకు వృత్తి నైపుణ్యం పెంచేందుకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇంజినీరింగ్, ఐటి, మేనేజ్‌మెంట్ విద్యార్థులతోపాటు వివిధ సంస్థల ఉద్యోగులకు ప్రజాసంబంధాల ప్రాముఖ్యతను తెలియజేసి వారు ఉన్నతంగా ఎదిగేందుకు దోహదం చేస్తోంది. ఈ జాతీయ అవార్డు రావడం పట్ల టీటీడీ ప్రజాసంబంధాల అధికారి డా.టి.రవి, పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ వ్యవస్థాపక ఛైర్మన్ సి.రమాకాంతశర్మ, కార్యదర్శి డి.చంద్రమోహన్, ఉపాధ్యక్షులు చంద్రమోహన్‌రావు, కోశాధికారి ఆచార్య చక్రవర్తి రాఘవన్, మాజీ ఛైర్మన్లు డా.స్వరాజ్యలక్ష్మి, డా.ఎన్.బి.సుధాకర్ రెడ్డి, ఆచార్య త్రిపురసుందరి, నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఎన్.బి.హర్షవర్ధన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆర్సీకె.రాజు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## అంగన్వాడీల నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి

**- వాడ గంగరాజు పిలుపు**

**పలమనేరు మేజర్ న్యూస్ :**
రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం డిసెంబర్ 8 నుండి జరిగే నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని మంగళవారం పలమనేరు లో జరిగిన సమావేశంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు , అంగన్వాడి యూనియన్ ఏఐటీయూసీ ప్రాజెక్టు కార్యదర్శి శాంతి లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడిల సమస్యలు పరిష్కారం చేయకపోగా ఎఫ్ఆర్ఎస్ యాప్ తో పాటు కొత్త కొత్త యాపులు తీసుకొచ్చి అంగన్వాడీలపై అదనపు భారం మోపడం దుర్మార్గమన్నారు. సుప్రీంకోర్టు అంగన్వాడీలకు గ్రాట్యూటీ అమలు చేయాలని, కనీస వేతనాలు ఇవ్వాలని తీర్పు ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం సిగ్గుచేటు. ఇప్పటికైనా సమ్మెకు వెళ్లకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలంటే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలి. రిటైర్మెంట్ బెనిఫిట్ ఐదు లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ గా మార్చాలని, వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలని, హెల్పర్లు ప్రమోషన్లు వయోపరిమితి 50 సంవత్సరాలు పెంచాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని డిమాండ్ చేశారు. 2017 నుండి పెండింగ్ లో ఉన్న అన్ని రకాల బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలని, ప్రీస్కూల్ బలోపేతం చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం డిసెంబర్ 8 నుండి జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సిఐటియు పట్టణ అధ్యక్ష , కార్యదర్శులు గిరిధర్ గుప్తా, సుబ్రహ్మణ్యం లతో అంగన్వాడీలు పాల్గొన్నారు.




## ప్రతి పేద వాడి ఇంటి ముంగిట ప్రభుత్వ వైద్య సేవలు : డాక్టర్ రష్మిత

**గుడిపాల, మేజర్ న్యూస్ :** గుడిపాల మండల కేంద్రంలో కుప్పిగానిపల్లి గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ రష్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ రశ్మిత తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు .కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు75మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డాక్టర్ రష్మిత ,శ్రీలక్ష్మి ,సరిత, శిల్పా ,సరస్వతి ,శివగామి ,కిరణ్ కుమారి ,గీతిక, శ్రీకర్ ,104 ప్రవీణ్ సిబ్బంది ,రోగులు పాల్గొన్నారు.



## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలి-తహసిల్దారు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని వెదురుకుప్పం తహసిల్దారు జయంత్ కుమార్ కోరారు. మంగళవారం వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఓటర్ నమోదు పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఓటర్ నమోదుకు కావలసిన ఫారంలు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు తమకు కావలసిన సూచనలు సలహాలను ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద, ఉప తహసిల్దారు కోమల, ఎన్నికల ఎన్రోల్మెంట్ కంప్యూటర్ ఆపరేటర్ హరీ రామ్, విద్యార్థులు పాల్గొన్నారు.



జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు. ప్రచురితమయ్యే ప్రతి కథనం,
రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా
దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి
ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత
హస్తాలతో వేడుకుంటున్నాం.. మరింత
సమాచారం అందించాల్సిన వారు
ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

కె. సురేష్ బాబు, ఫోన్ నెంబర్: 94416 65773
ఎన్. లక్ష్మీనారాయణ ఫోన్ నెంబర్: 63011 07116

# నేటితో రాళ్ళబూదుగూరు ప్రాథమిక పాఠశాల100 సంవత్సరాలు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** శాంతిపురం మండలంలోని మేజర్ పంచాయతీ రాళ్ళబూదుగూరు గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు నేటితో వందేళ్ళు పూర్తి అయ్యింది. ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పి వారికి ఉన్నత శిఖరాలకు చేరడానికి బీజం పడిన ప్రదేశమే ఈ ఎంతో విశిష్ట ఘన చరిత్ర గల పాఠశాల. నేల రాతలతో మొదలై ఎంతోమంది తలరాతలు మార్చిన వీధిబడి ఇది. ఇక్కడ చదువుకుని దేశ, విదేశాల్లో ఉన్నతమైన శిఖరాల్లో స్థిరపడిన వారు ఎంతోమంది ఉన్నారు. రాళ్ళబూదుగూరు ప్రాంతం జమీందారుల పాలనలో వున్నప్పుడు వారి లెక్కలు చూసుకునేందుకు గుమస్తాలు కావాలని కొంతమంది పండితులను జీతాలకు పెట్టుకుని వారి ద్వారా కొంతమందికి నేల రాతలపై పాఠాలు చెప్పే వారు. అలా మొదలైన బడి కొంత కాలానికి వీధి బడిగా మారి తదనంతరం శ్రీ కోదండ రామాలయంలో కొంతమందికి పాఠాలు నేర్పారు.అలా చదువుకొన్న వారిలో ఒకప్పుడు సినీ దర్శకుడు బీఆర్ పంతులు, కర్లం బుచ్చయ్య, మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి సోమయ్య ఉన్నారని పెద్దలు చెప్పుకొచ్చారు. ఆ తరువాత ఇసుకోలు మునస్వామి కుమ్మరి పెంకుటిల్లును జమీందారులు అద్దెకు



తీసుకుని కృష్ణమాచారి పండితుల ద్వారా బడి నడిపారు. జిల్లాలు ఏర్పడిన తరువాత రాళ్ళబూదుగూరు కు ప్రభుత్వ పాఠశాల కావాలని జమీందారులు వినతులు చేసుకున్నా అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం పటించుకోలేదు. సంవత్సరాలు గడిచే కొద్దీ చదువుకొనేవారు అధికం కావడంతో జమీందారులు గట్టిగా పోరాడారు. స్పందించిన ప్రభుత్వం 1923 నవంబర్ 29న రాళ్లబూదుగూరుకు ప్రాథమిక పాఠశాలను మంజూరు చేసింది. 1958 వరకు అద్దె భవనం లోనే కొనసాగింది. పాఠశాల భవన నిర్మాణానికి బీఆర్ పంతులు తండ్రి స్థలదానం చేశారు.1957 అక్టోబరు 1న అప్పటి చిత్తూరు కలెక్టర్ ఎ రామచంద్రా రెడ్డి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలభవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ఏ భగవంత రావు 1958 జూన్ 15న భవనాన్ని ప్రారంభించారు. అప్పుడు చుట్టుపక్కల ఎక్కడా పాఠశాల లేక పోవడంతో సుమారు 15 నుంచి 20 గ్రామాల నుంచి పిల్లలు వచ్చి చదవుకొనేవారు. విద్యార్థులు అధికం కావడంతో 1969లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రభుత్వం మంజూరు చేసింది. విద్యార్థుల సంఖ్య ఎక్కువ కావడంతో గ్రామానికి దూరంగా ఉన్నత పాఠశాలను ఏర్పాటు చేశారు. ప్రాథమిక పాఠ శాలను అక్కడే కొనసాగించారు. పాత భవనం శిథిలా వస్థకు చేరుకుని, పెంకులు రాలి కింద పడతుండ డంతో 10 సంవత్సరాల క్రితం కొత్త భవనం కట్టారు. అది చాలకపోవడంతో అదనపు గదులు మంజూరు చేశారు. దీంతో పాత పెంకుటిల్లుకు తాళం వేశారు. ప్రస్తుత ప్రభుత్వం నాడు-నేడు కింద పాఠశాలను అభివృద్ధి చేశారు. ప్రస్తుతం ఇక్కడి పాఠశాలలో ఒకటి రెండవ తరగతులు మాత్రమే నిర్వహిస్తున్నారు 3,4,5 తరగతి విద్యార్థులను ఉన్నత పాఠశాలకు మార్చారు.ప్రాథమిక పాఠశాలల్లో చదువుకుం టున్న ప్రస్తుతం 1, 2 తరగతి విద్యార్థులు సమారు 50 మంది చదువుకుంటున్నారు. ఇదే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహించిన కె రామమూర్తి 1998 సంవత్సరం గాంధీ జయంతి రోజున గాంధీ విగ్రహాన్ని పాఠశాల ఆవరణం లో ఏర్పాటు చేశారు.అప్పటి డీఈవో ప్రభాకరరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరింప చేశారు. ఆసియాలో మొట్ట మొదటగా కెమరా ఉమెన్ పేరు తెచ్చుకున్న బీఆర్ విజయలక్ష్మి ఇక్కడ చదువుకున్న వారేనని స్థానికు చెబుతున్నారు. అలా అంచలంచెలుగా అభివృద్ధి చెందిన



ప్రాథమిక పాఠశాల నేడు 29.11.2023 నాటికి వంద సంవత్సరాలు పూర్తి చేసుకోవడం అనందంగా వుందని రాళ్ళబూదుగూరు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇలా ఈ పాఠశాల ఎంతో ఘన చరిత్ర గురించి చెప్పుకుంటూ పోతే కాలం సరిపోదు రాసుకుంటూ పోతే పేజీలు సరిపోవు. ఈ పాఠశాలకు గ్రామానికి చెందిన రచయిత కుమార్ (కలం పేరు నవ్యశ్రీ) అక్షరాలు నేర్పిన లక్షల జీవితాల శతాబ్ది ఉత్సవాలు అనే పేరు మీద పుస్తకాన్ని రచిస్తున్నారు

## ఉపాధ్యాయులను భయభ్రాంతులకు గురి చేయొద్దు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** పోర్టో ఫఔరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్ ఆర్గనైజేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోస్ట్, కమ్మ కండ్రిగలో చిన్న చిన్న విషయాలకు ఉపాధ్యాయులకు ఫోకస్ నోటీసులు, చార్ట్ మెమోలు ఇవ్వటానికి నిరసనగా పోస్టర్ జిల్లా చైర్మన్ డాక్టర్ ఉమామహేశ్వర్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ మనో విశ్లేషణ సీర్ధాంతం ప్రకారం విద్యార్థి మనుగుడా అభివృద్ధి విద్యార్థి యొక్క పరిసరాలు, విద్యార్థి మనుగడ అభివృద్ధి విద్యార్థి యొక్క పరిసరాలు విద్యార్థి అభీష్టము తల్లిదండ్రులులో మేము ఉపాధ్యాయులపై ఆధారపడి ఉంటుందని విశ్లేషించారు. కేవలం ఉపాధ్యాయులపైనే నేరం మోపుతూ సమాజంలో దోషిగా చిత్రీకరించటం మానుకోవాలన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంచార జాతులకు కుల గణనలో సముచిత స్థానం కల్పించాలి

- రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసరావు



**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** సంచార జాతులకు రాజ్యాంగపరంగా రావలసిన హక్కులను కల్పిస్తూ కుల గణనలో సముచిత స్థానం కల్పించాలని రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసరావు కోరారు. మంగళ వారం చిత్తూరు నగరంలోని స్థానిక కట్టమంచి వెంకుసా కళ్యాణ మండపంలో సంచార జాతుల రాజ్యాంగ హక్కుల మహా సింహ గర్జన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు గోరంట్ల శ్రీనివాసరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలస వచ్చిన సంచార జాతులను గుర్తించి వారికి కుల సర్టిఫికెట్లు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు వంటి శాశ్వత గుర్తింపును ప్రభుత్వం అందజేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణనను సకాలంలో పూర్తిచేసి సంచార జాతులకు కుల గణన చేసి సముచిత స్థానం కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సీడ్ ప్రోగ్రాం నిధులు పూర్తిగా విడుదల చేసి రాష్ట్రంలో అర్హత కలిగి నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి నిధులు వచ్చే లాగా ప్రయత్నం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, బిసి వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ను కోరుతున్నాం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచార జాతుల జనాభా సంఖ్య సుమారుగా 70 లక్షల మంది ఉన్నారని, తమకు రాజకీయ రిజర్వేషన్ తప్పనిసరిగా ప్రకటించాలని మాకు చట్టసభల్లో ప్రాధాన్యత కల్పించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేసినారు.అనంతరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు రొట్ట లక్ష్మి మాట్లాడుతూ సీడ్ ప్రోగ్రాం నిధులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా ప్రభుత్వాం చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కటారి రవీంద్ర, వెంకటరమణ అట్లూరి శ్రీనివాస్, టికే రాజా, రమణారెడ్డి, సుధాకర్ చౌదరి,నారాయణమ్మ ,సంపంగి, టి. రవికుమార్ మల్లిక, ఈశ్వర్ దేవర్,తోట ఈశ్వర్, ధనలక్ష్మి, ఎన్. గంగయ్య, ఎం సుబ్రహ్మణ్యం, స్రవంతి పుష్ప ఇతర సంచార జాతుల కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దొంగ ఓటర్లను తొలగించమని పదేపదే చెప్పినా తొలగించలేదు

- జిల్లా కలెక్టర్‌ను కలిసిన టిడిపి నాయకులు



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో దొంగ ఓటర్లు, మృతి చెందిన వారి ఓటర్లు తొలగించమని గతంలో పలుమార్లు ఆధారాలతో సహా అందజేసిన ఇంతవరకు తొలగించలేదని తెలుగుదేశం పార్టీ చిత్తూరు తిరుపతి పార్లమెంటు నియోజకవర్గాల అధ్యక్షులు పులివర్తి నాని నరసింహ యాదవ్‌లు ఆరోపించారు. టిడిపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డిని డ్రాఫ్ట్ ఎలక్ట్రోరల్ రోల్స్ ఉన్న లోపాలను సరిదిద్దాలని జిల్లా కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ జిల్లాలోని ఒక్కొక్క నియోజకవర్గంలో 30 వేల నుండి 35 వేల వరకు దొంగ ఓటర్ల జాబితాను గుర్తించడం జరిగిందన్నారు. ఈ లెక్కన తిరుపతి పార్లమెంటు పరిధిలో ఒక లక్ష 30 వేల దొంగ ఓటర్లు ఉన్నట్లు తమ పార్టీ నాయకుల విచారణలో తేలింది అన్నారు. ఎప్పటికైనా జిల్లా కలెక్టర్‌తో పాటు ఇతర అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర ఎన్నికల అధికారులకు అలాగే కేంద్ర ఎన్నికల అధికారుల దృష్టికి ఫిర్యాదు చేయనున్నట్టు చెప్పారు. తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జి సుగుణమ్మ మాట్లాడుతూ గతంలో తిరుపతిలో జరిగిన పార్లమెంటు ఎన్నికలు గాని ఎమ్మెల్సీ ఎన్నికలు గాని కార్పొరేషన్ ఎన్నికల్లో మొత్తం దొంగ వోట్లతోనే వైసీపీ అధికారంలోకి వచ్చిందన్నారు. స్వర్ణంలో ఇలాంటి తప్పుడు నిర్ణయాలు రౌడీ రాజకీయాలతో ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో వైసిపి నాయకుల ఆగడాలు రోజురోజుకు తీవ్రతరం అవుతున్నాయని చెప్పారు. ఒక తిరుపతి నియోజకవర్గంలో 20వేల నుండి 25వేల వరకు దొంగ ఓటర్లను చేర్పించారని గుర్తు చేశారు. కలెక్టర్ ను కలిసిన వారిలో సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, సత్యవేడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే హేమలత, తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, టిడిపి రాష్ట్రకార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్ ఉన్నారు.

## విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటల్స్ పంపిణీ

జి జే యం చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టీ గురజాల చెన్నకేశవులు నాయుడు

చిత్తూరు సిటీ మేజర్ న్యూస్. విద్యార్థులకు జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టీల్ వాటర్ బాటల్స్ పంపిణీ చేయడం జరిగిందని జిజేఎం చారిటబుల్ ట్రస్ట్ ట్రస్ట్ చెన్నకేశవులు నాయుడు తెలిపారు. మంగళవారం నగరం లోని స్థానిక ఆరవ డివిజన్ కు చెందిన సంజయ్ నగర్ కాలనీ లోని గల ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రం లోని 100 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ లను అందించడం జరిగిందని చెన్నకేశవ నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కార్పొరేటర్ యువరాజులు నాయుడు,తెదేపా నాయకులు గౌస్ బాషా,మౌలిక,గౌస్ భాషా, మదన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి పూలే

పూలే కి నివాళులర్పించిన టిడిపి నాయకులు

**తిరుపతి, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు నరసింహ యాదవ్ తిరుపతి నియోజకవర్గ ఇంచార్జ్ సుగుణమ్మ లు తెలిపారు. మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 133వ జయంతిని పురస్కరించుకొని బాలాజీ కాలనీలోని పూలే విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే ఆశయాలకు అనుగుణంగా వెనుకబడిన కులాలకు అన్ని రాజకీయ పార్టీలలో సామాజికంగా రాజకీయంగా తగిన ప్రాధాన్యత కల్పించేలా డిమాండ్ చేస్తున్నామన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు వెనుకబడిన కులాలకు తగిన ప్రాధాన్యతను కల్పించి వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చేసేందుకు సమయం తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. చట్టసభలలో నామినేటెడ్ పదవుల్లో వెనుకబడిన కులాలకు తగున ప్రాధాన్యత కల్పించి కార్పొరేషన్ ఏర్పాటు చేసి తద్వారా చేతి వృత్తుల వారు ఆర్థికంగా అభివృద్ధి చేసేలా చేసిన ఘనత టిడిపి దేని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి దంపురి భాస్కర్ యాదవ్, తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు సింగంశెట్టి సుబ్బరామయ్య, టిడిపి నగర అధ్యక్షులు వంటి కుంట చినబాబు, టిడిపి తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఆర్ ముని రామయ్య, బీసీ సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు సత్తు మధుసూదన యాదవ్, జగన్నాథం, ఎం ఆర్ పల్లి రామచంద్రారెడ్డి,లు ఉన్నారు.

## ఆహార నాణ్యత పాటించకపోతే చర్యలు తప్పవు

- హెల్త్ ఆఫిసర్ అన్వేష్ రెడ్డి

**తిరుపతి అర్బన్ మేజర్ న్యూస్**

తిరుపతి పుణ్యక్షేత్రంలోని హొటళ్ళు, పాస్ట్ ఫుడ్ సెంటర్లలో విక్రయించే ఆహారంలో నాణ్యత పరమైన ప్రమాణాలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫిసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, తిరుపతి జిల్లా ఫుడ్ సేఫ్టి ఆఫిసర్ మద్దిలేటి హెచ్చరించారు. తిరుపతి లక్ష్మీపురం సర్కిల్ వద్ద ఉన్న బార్బీ క్యూ నేషన్, మరో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లో నాణ్యత లేకుండా ఫుడ్ అమ్ముతున్నారనే ఫిర్యాదు రావడంతో మంగళవారం మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ మద్దిలేటి లు హొటల్లోని వంటగదులను తనిఖీ చేసి పాచిన పదార్థాలు, వారం రోజుల క్రితం ఫ్రిజర్లో ఉంచిన మాంసమును స్వాధీనం చేసుకొని ల్యాబ్ కు తరిలించి, సంబంధిత హొటల్స్ కు నోటీసులు జారీ చేసి జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఆరోగ్య అధికారి అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలో ప్రజలకు నాణ్యతలేని ఆహారం అమ్మి సొమ్ము చేసుకోవాలని చూస్తే కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదేశాల మేరకు చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో వేటరనరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ సుమతి, శానిటరీ ఇన్స్ స్పెక్టర్లు, శానిటరీ మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బడుగు బలహీనవర్గాలకు అభ్యున్నతికే రాష్ట్ర కుల గణన ప్రాంతీయ అవగాహనా సదస్సు -2023 : కలెక్టర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:**
9 దశాబ్దాల కాలం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం కుల గణన చేపట్టడం పేదవారి అభ్యున్నతికి దోహదం చేస్తుందని ప్రాంతీయ సదస్సుకు అధ్యక్షత వహించిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకట రమణారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల గణన – 2023 ఆవశ్యకత పై తిరుపతి, యస్.పి.యస్.ఆర్. నెల్లూరు, చిత్తూరు, వై.యస్.ఆర్. కడప మరియు అన్నమయ్య జిల్లా ల ప్రాంతీయ సదస్సును మంగళవారం శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించగా ప్రజాప్రతినిధులు వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తొమ్మిది దశాబ్దాలుగా కుల గణన జరగలేదని, మనదేశంలో 1872 లో తొలిసారిగా జన గణన ప్రారంభమైంది. 1931లో కుల గణనతో కూడిన జన గణన జరిగింది. తరువాత కాలంలో ఎస్సీ, ఎస్టీ కులాల మినహా మిగిలిన వారిని జనరల్ కేటగిరీ కింద లెక్కిస్తూ వస్తున్నారని అన్నారు. ఆ తరువాత చేపట్టిన జనాభా గణనలో గత గణన లు ఆధారంగా పరిశీలనలోకి తీసుకొని వంద శాతం మేరకు పెరుగుతూ వచ్చేదని అన్నారు. అలాకాకుండా శాస్త్రీయంగా వాస్తవంగా ఉన్న



కులాల వారి జనాభాను గుర్తించడానికి మన ప్రభుత్వం కుల గణన కు శ్రీకారం చుట్టిందని అన్నారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు రెడ్డప్ప మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అంతరాలు తొలగాలని నిర్ణయించిన మేరకు నేడు నేను ఈ పదవిని వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో చేపట్టానని అన్నారు. బడుగు బలహీన వర్గాలలో ఉన్న అంతరాలు తొలగిపోవాలి నేడు ఈ కుల గణన చేపట్టడం సమ సమాజ స్థాపనకు దోహదపడుతుందని సహకరించాలని అన్నారు. రాష్ట్ర శాసనమండలి సభ్యులు సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలకు ఆత్మగౌరవం కల్పించిన వ్యక్తిని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వము చేపట్టని విధంగా రాష్ట్రంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రాజకీయ ఆర్థిక సమానత్వం కల్పించారని అన్నారు. కుల గణన వల్ల ప్రయోజనం ఉంటుందని మన ప్రక్క రాష్ట్రం తమిళనాడులో 1980లో జరిపారని అప్పటి లెక్కల ప్రకారం బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ శాతం ఆ రాష్ట్రం పెంచిందని, దీనివల్ల సమానత్వం సాధించగలుగుతామని అన్నారు. తిరుపతి నగర మేయర్ శిరీష మాట్లాడుతూ సమాజంలో అంతరాలు తొలగాలంటే తప్పనిసరి కుల గణన అవసరమని ఎన్నో సర్వే సంస్థలు చెబుతున్నాయని అన్నారు. ఈ సదస్సులో తిరుపతి కుల గణన అధికారి జిల్లా జెసి డి కె బాలాజీ, విసి భారతి, కాపు కార్పొరేషన్ చైర్మన్ శేషగిరి ఎండి కృష్ణమూర్తి చిత్తూరు డిఆర్ఓ రాజశేఖర్, చిత్తూరు జిల్లా కుల గణన అధికారి జెడ్పిసిఓ ప్రభాకర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు అయిన శాంతి, వనిత, వరలక్ష్మి, సుమతి, తిలక్ బాబు వెంకటనారాయణ, భూపేష్ గోపీనాథ్, పురుషోత్తం ఎల్లప్ప, రమణ ,వివిధ జిల్లాల నుండి హాజరైన ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు, సంక్షేమ శాఖల అధికారులు చెన్నయ్య, భాస్కర రెడ్డి, డి ఎల్ డి ఓ ఆదిశేషారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

## పూలే కు నివాళులర్పించిన జనసేన నేతలు



**తిరుపతి, మేజర్ న్యూస్ :**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే కు జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. పూలే 133వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం బాలాజీ కాలనీ సర్కిల్లోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. బడుగుల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను రాజారెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మునస్వామి, హేమకుమార్, రాజేష్ ఆచారి, నాగరాజు హిమవంత్, రమేష్ నాయుడు, వినోద్, నవీన్, హేమంత్, రవి, పురుషోత్తం, మునికుమర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెప్కో బ్యాంకు 55వ వ్యవస్థాపక దినోత్సవం

**తిరుపతి, మేజర్ న్యూస్ :** రెప్కో బ్యాంకు 55వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం తిరుపతి జీకార్ స్టేట్ లోనే ఆ బ్యాంకు శాఖలో ఘనంగా నిర్వహించారు. వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక డిస్కౌంట్ మేలను ప్రతి ఒక్క కస్టమర్ చదివినగం చేసుకోవాలని బ్రాంచ్ చీఫ్ మేనేజర్ తెన్నావన్ కోరారు. ఖాతాదారులకు మెరుగైన సేవల అందించడమే తమ బ్యాంకు లక్ష్యమని, తమ కస్టమర్లకు విశిష్ట సేవలను అందిస్తూ మరింత చేరువ అయ్యేందుకు ఎన్నో స్కీములను ప్రవేశపెట్టామన్నారు. తమ బ్యాంకు ఆధ్వర్యంలో మహిళలకు వృద్ధులకు పిల్లలకు ప్రత్యేక స్కీములను ఖాతాదారులకు అందుబాటులో ఉంచామన్నారు. ఇతర వివరాలకు 0877 2258802 నెంబర్ లో సంప్రదించాలని చీఫ్ మేనేజర్ కోరారు.

## నగరభివృద్ధికి బిజెపి అడ్డంకి

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**




రోజురోజుకీ మహా నగరంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతి అభివృద్ధికి బిజెపి అడ్డంకులు సృష్టించి అడ్డు తగులుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్కర్ కృష్ణ ప్రసాద్ మండిపడ్డారు. న్యూ బాలాజీ కాలని లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో జరిగిన టీటీడి నిధులతో తిరుపతి అభివృద్ధి అనే అంశంపై ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశంలో అన్ని రాజకీయ పక్ష నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆ పార్టీ తరపున పాల్గొని మాట్లాడారు. తిరుపతి అభివృద్ధి కొరకు టిటిడి నిధుల కేటాయింపుకు తమ పార్టీ మద్దతును తెలియజేస్తున్నట్లు తెలిపారు. అంతేకాక భారతదేశంలోనే అభివృద్ధి చెందిన నగరంగా హైదరాబాద్ ను కెసీఆర్ అభివృద్ధి చేశారో అలాగే తిరుపతిని ఆ స్థాయిలో నిలబెట్టేందుకు కృషి చేయాలే తప్ప బీజేపీ నాయకులు మోకాలడ్డు వేయడం సబబు కాదన్నారు. తెలుగుదేశంతో సహా అన్ని పార్టీలు ఈ అంశంపై పూర్తి మద్దుతు ఇస్తున్న తరుణంలో ఈ అంశంపై బిజెపి నాయకుల ధోరణిని మార్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ సురేష్, అంజయ్య, రాయలసీమ మేధావుల ఫోరమ్ పురుషోత్తం రెడ్డి, పాత్రికేయులు పాల్గొన్నారు.

## సమసమాజంకు కృషి చేసిన మహాత్ముడు పూలే : టీటీడీ చైర్మన్ భూమన



**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** భారతీయ సమాజంలో పేరుకుపోయిన కులవ్యవస్థను, పొంగిపొరలుతున్న అసమానతలను రూపు మాపి అణగారిన వర్గాలకు సామాజిక బాధ్యత కల్పించేందుకు నిరంతరం కృషి చేసిన మహాత్ముడు జ్యోతిరావ్ పూలే అని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కొనియాడారు. జ్యోతిరావ్ పూలే 139వ వర్ధంతిని పురస్కరించుకొని బాలాజీ కాలనీలోని పూలే విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు జనావళి అభ్యున్నతే ధ్యేయంగా నిరాడంబర జీవితాన్ని గడుపుతూ సమ సమాజ నిర్మాణానికి కృషి చేసిన పూలేని స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, మునిరామిరెడ్డి, వరికుంట నారాయణ, కట్టా గోపియాదవ్, సాకం ప్రభాకర్, దేవదానం, గీత యాదవ్, సునీల్ యాదవ్, మదుసూధన్ నాయుడు, తాళ్లూరి ప్రసాద్, నాథముని పాల్గొన్నారు.

## నేడు ఎస్వీయూలో ధర్మనిధి ఉపన్యాస

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్**
శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో బుదవారం ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం నిర్వహించనున్నారు. ఆచార్య జాస్తి సూర్యనారాయణ పేరుతో ఈ ధర్మనిధి ఉపన్యాస కార్యక్రమం చేపట్టారు. సంస్కృత సాహిత్యం, ఉత్తర రామ చరిత వైశిష్ట్యం అనే అంశంపై జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం ఆచార్యులు కొంపెల్ల రామ సూర్యనారాయణ మాట్లాడుతారన్నారు. ఉదయం 10 గంటల ప్రాంతంలో ఎస్వీయూ సెనేట్ హాల్లో ధర్మనిధి ఉపన్యాస వర్సిటీ ఇన్ చార్జి వీసీ ఆచార్య జీఎం సుందరవల్లి ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి సాహిత్యవేత్తలు, విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు హాజరుకావాలని ఎస్వీయూ తెలుగు విభాగాధిపతి ఆచార్య ఆర్.రాజేశ్వరమ్మ కోరారు.

## ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామంటూ ముందస్తుగా ఎంపీడీవోకు ఫిర్యాదు



**ఏర్పేడు మేజర్ న్యూస్:** మండలంలో అంగన్వాడీ కార్యకర్తలు తమ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమస్యలపై పోరాటానికి సిద్ధమవుతున్నారు. అందులో భాగంగా ముందస్తుగా ఆందోళన కార్యక్రమాలు డిసెంబర్ 8వ తేదీ నుండి చేపడతామని ఎంపీడీవో గిడ్డయ్యకు తెలియపరుస్తూ మంగళవారం ఏర్పేడు మండలంలో అంగన్వాడీ కార్యకర్తలు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కార్యకర్తలకు ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చెప్పారు. అంగనవాడి కార్యకర్తలకు ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చలేదని గుర్తు చేశారు వాటిపై డిసెంబర్ 8వ తేదీ నుండి కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు అందుకు సంబంధించిన మంగళవారం ఏర్పాటు ఇవ్వడం జరిగిందని చెప్పారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## కార్తీకమాసం సందర్భంగా ఆకాశ దీపం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :**
శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీకమాసం సందర్భంగా సాయంత్రం ఉంజల సేవ మండపం వద్ద ఆకాశ దీపాన్ని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు వెలిగించారు, ఈ ఉత్సవంలో దేవస్థానం అధికారులు అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, డిప్యూటీ ఈవో జే వెంకటసుబ్బయ్య, ప్రత్యేక ఆహ్వాన సభ్యులు శ్రీదేవి, ఆలయ అధికారులు టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, వేద పండితులు , అర్చకులు చందు శర్మ , దేవస్థానం సిబ్బంది చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, దాము, పాలమగం రవి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి అంబేద్కర్ రాజ్యాంగం దిక్సూచిక

**- పాస్టర్ సుందర్ రాజు**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన భారత రాజ్యాంగం బాటలో ప్రస్తుతం తరుణంలో ముస్లింలు, క్రైస్తవులు వేకం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని స్థానిక నిత్య జీవ ఆరాధన మందిరంలో క్రిస్టియన్ ముస్లింల సహోదరులు ఐక్యవేదిక మొదటిగా పాస్టర్ సుందర్ రాజు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సమావేశంలో క్రిస్టియన్ సహోదరులు ముస్లిం సహోదరులు మాట్లాడుతూ 1 మైనారిటీ భక్తుల సామాజిక న్యాయపరమైన పోరాటపటిమా 2 పేదరిక నిర్మూలనకై సేవా దృక్పథం కలిగి ఉండుటకై ఈ ఐక్యవేదిక తోడ్పడుతుంది 3 సట్ట సభలో రాజ్యాంగబద్ధమైన నామినేటి స్థానాలు ఏర్పాటు కొరకు ప్రయత్నాలు 4 ఈద్గాలు బరియల్ గ్రౌండ్ స్థల కేటాయింపు కొరకై ప్రయత్నాలు 5 కమిటీ నిర్మాణం కొరకై ప్రభుత్వం యంత్రాగ మనకు విన్నవించుట. ఈ సమావేశంలో ముస్లిం పెద్దలు మౌలాల దైవజనులు సుందర్ రాజ్ మరియు విజయ్ కుమార్ భాస్కర్ వై బాబు క్రైస్తవ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## టిబి కేసులను తక్షణమే నిక్షయ్ లో నమోదు చేయాలి

**: డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర పి జోషి**

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :**
జిల్లాలోని ప్రైవేట్ విభాగాలలో ప్రతి ఒక్క టీబి కేసును గుర్తించి తక్షణమే నిక్షయలో నమోదు చేయాలని టీబీ జంక్షన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా న్యూఢిల్లీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రాజేంద్ర పి జోషి సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన తిరుపతి జిల్లాను సందర్శించారు. అలాగే ప్రవేట్ ఆసుపత్రుల టీబీ కేసులను గత మూడేళ్ల వరకు ఇప్పటి వ్యత్యాసాలను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షయ నివారణ అధికారి డాక్టర్ టి రమేష్, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, క్షయ అధికారి డాక్టర్ అరుణ సులోచన దేవి, ఏపీ కన్సల్టెంట్లు డాక్టర్ మహేష్ అండ్ డాక్టర్ సమంత గ్రేస్, ఇతర కన్సల్టెంట్లు, ఎన్.టి. ఇ.పి సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షయ నివారణ అధికారి డాక్టర్ టి రమేష్, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీహరి, క్షయ అధికారి డాక్టర్ అరుణ సులోచన దేవి, ఏపీ కన్సల్టెంట్లు డాక్టర్ మహేష్ అండ్ డాక్టర్ సమంత గ్రేస్, ఇతర కన్సల్టెంట్లు, ఎన్.టి. ఇ.పి సిబ్బంది పాల్గొన్నారు.